క్లుప్తంగా

వన సంరక్షణ అందరి బాధ్యత



విద్యార్థులతో ఫారెస్ట్ రేంజర్ నాగిరెడ్డి

జ్యోతినగర్: వన సంరక్షణ మనందరి బాధ్యత అని కన్నాల ఫారెస్ట్ రేంజర్ నాగిరెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మంగళవారం ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్ జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులతో బుగ్గ రామస్వామి అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వన సందర్శనలో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కలకు సంబంధించిన విషయాలు తెలియజేశారు. సెక్షన్ ఆఫీసర్ రహమతుల్లా, ఉపాధ్యాయులు పెర్కారి శ్రీధర్‌రావు, గుర్ల అంజన్ కుమార్, కేడియం శ్రీనివాస్, పాత తిరుపతి, విద్యార్థులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

పనిస్థలాల్లో భద్రతా నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్

పాలకుర్తి: కార్మికులు పనిస్థలాల్లో మాత్రమే కాకుండా ప్రతిచోట భద్రతా నియమాలు పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. కేశోరాం ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, సెక్యూరిటీ ఇన్‌చార్జి రవీందర్‌రెడ్డి, కార్మికులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్ పార్కులో విద్యార్థుల వనదర్శిని



రామగుండం: అటవీశాఖ అధికారులు వనదర్శిని పేరిట అంతర్గాం మండల పరిధిలోని అర్బన్ పార్కును విశ్వభారతి, నవోదయ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులకు అడవులతో కలిగే లాభాలు, వాతావరణ సమతుల్యత, నీటి వనరుల సంరక్షణ, అటవీ ఉత్పత్తుల పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఫారెస్టు రేంజి ఆఫీసర్ సీహెచ్.నాగయ్య, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సయ్యద్ రహ్మతుల్లా, బీట్ ఆఫీసర్ మీర్జా ఇర్షద్ బేగ్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ సందర్శన



యూనిఫాం అందిస్తున్న పర్యవేక్షణ బృందం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌ను జిల్లా మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్ల ప్యానల్ పర్యవేక్షణ బృందం మంగళవారం సందర్శించారు. రికార్డులను, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులు, సైన్స్ ప్రయోగశాలలను పరిశీలించారు. అనంతరం బృందం చేతుల మీదుగా విద్యార్థులకు హౌస్ యూనిఫాం అందించారు. బృందం సభ్యులు రాజ్‌కుమార్, శాదుల్, సదానందం, సత్యనారాయణ, సంతోష్ కేసరి, శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్‌కౌర్ ఉన్నారు.

రాష్ట్ర ఐక్యత సభ జయప్రదం చేయాలి

గోదావరిఖని: ప్రగతిశీల మహిళా సంఘం ఐక్యత సభను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షురాలు బుచ్చమ్మ పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ యూనియన్ కార్యాలయం వద్ద మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. 24న మంచిర్యాల జిల్లాలో రెండు రాష్ట్ర కమిటీలుగా సంఘాలు ఒక్కటి కాబోతున్నాయన్నారు. మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా నాయకుల్లు మంగ, బండ పద్మ, కుందారపు శారద, సమ్మక్క, రాధక్క పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: స్థానిక ఆర్జీ–2ఏరియా పోతనకాలనీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని టీబీజీకేఎస్ యూనియన్ ఆర్జీ–2వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను టీబీజీకేఎస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించి మాట్లాడారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆర్జీ–2 సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్, చంద్రయ్య, నరేశ్ పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: రేషన్‌కార్డుల జారీపై వివరిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్



రామగుండం: టీటీఎస్ అంతర్గాంలో అధికారులతో గ్రామస్తుల వాగ్వాదం



ఓదెల: బీమరిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సీఈవో నరేందర్



జూలపల్లి: అబ్బాపూర్‌లో అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు



ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లిలో మాట్లాడుతున్న అధికారి



రామగిరి: రత్నాపూర్‌లో ఆందోళన చేస్తున్న మహిళలు

సభలు.. నిరసనలు

- జాబితాలో పేర్లు లేవంటూ ఆందోళన

పెద్దపల్లిరూరల్/కమాన్‌పూర్/ఎలిగేడు/సుల్తానాబాద్/జూలపల్లి/ఓదెల/పాలకుర్తి/యైటింక్లయిన్ కాలనీ/కాల్వశ్రీరాంపూర్/ఫెర్టిలైజర్‌సిటీ/యైటింక్లయిన్‌కాలనీ/రామగిరి/రామగుండం/ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తేనున్న సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం జిల్లావ్యాప్తంగా గ్రామసభలు ఏర్పాటు చేశారు. అనర్హులకే పథకాలు వర్తింపజేశారంటూ ప్రజలు నిరసన తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారి పేర్లను అధికారులు చదివి వినిపించారు. పేరు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

- పెద్దపల్లి మండలం బొంపల్లిలో భూస్వాములకే రేషన్‌కార్డులు ఇచ్చి పేదలను విస్మరించడమేంటని నిలదీయడంతో పోలీసులు జోక్యం చేసుకుని సముదాయించారు.
- జూలపల్లి మండలం అబ్బాపూర్‌లో గ్రామస్తులు అధికారులను నిలదీయడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. లబ్ధిదారుల వివరాలను ఎంపీవో అనిల్ రెడ్డి వెల్లడిస్తుండగా గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రాలేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు.
- పాలకుర్తి మండలంలోని గుడిపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి, ఉండేడ, వేంనూర్ గ్రామాల్లో భూములు ఉన్నవారికే ఇళ్ల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించిందని వాగ్వాదానికి దిగారు.
- కాల్వశ్రీరాంపూర్ మండలంలో 8 గ్రామ పంచాయతీల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు ప్రకటించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి, గుంటూరుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో లబ్ధిదారుల ఎంపికలో అసలైన అర్హులకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు వాదనకు దిగారు.
- రామగిరి మండలంలోని బుధవారంపేట, రాజాపూర్, పన్నూర్, రత్నాపూర్, సుందిళ్ల, జల్లారంలో నిర్వహించిన గ్రామసభల్లో గందరగోళ వాతవరణం నెలకుంది. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. జాబితాలో తమ పేర్లు జాబితాలో ఎందుకు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు.
- ధర్మారం మండల కమ్మరిఖాన్‌పేట గ్రామసభలో జాబితాలో అనర్హుల పేర్లు చేర్చారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అనర్హులతో జాబితా ఎలా తయారు చేశారని మాజీ సర్పంచు గుజ్జుల రమ వేణుగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు.
- రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని టీటీఎస్ అంతర్గాం, మద్దిర్యాల, విసంపేట, ఆకెనపల్లి, గోలివాడలో అనర్హులకు పథకాలు కల్పిస్తున్నారంటూ గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు



ధర్మారం: అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న నగర మేయర్ అనిల్‌కుమార్

కోల్‌సిటీ: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు తదితర సంక్షేమ పథకాలను అందజేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 1, 2, 6, 7, 11, 12,16, 17, 21, 22, 26, 27, 31, 32, 36, 37, 41, 42, 46, 47వ డివిజన్లలో వార్డు సభలు నిర్వహించారు. స్థానిక 31వ, 27వ డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జె.అరుణశ్రీ, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణుతో కలిసి మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, కల్వల శిరీష సంజీవ్, కార్పొరేటర్లు మహంకాళిస్వామి, ముస్తాఫా, తహసీల్దార్ కుమారస్వామి, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, నగరపాలక ఈఈ రామన్, జమీల్ పాషా, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వార్థ ప్రయోజనాల కోసమే వర్గీకరణ



మాట్లాడుతున్న గోనె ప్రకాశ్‌రావు

గోదావరిఖని: తమ స్వార్థ ప్రయోజనాల కోసమే ఏబీసీడీ వర్గీకరణను కొంత మంది అడ్డుకుంటున్నారని ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకుడు కాసిపేట లింగయ్యతో కలిసి మాట్లాడారు. ఎన్నో పోరాటాల మూలంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పును ఇస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామన్నారన్నారు. బుధవారం పెద్దపల్లి, ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన వెయ్యి గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమానికి అన్నికులాలు మద్దతుగా నిలవాలని కోరారు.

ఆర్జీ-2లో క్వార్టర్ల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2లో క్వార్టర్ల కౌన్సెలింగ్ మంగళవారం యైటింక్లయిన్‌కాలనీ సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు. ఏఎల్పీ, ఓసీపీ–2, ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో ఇంతవరకు క్వార్టర్లు లేని ఉద్యోగులు, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సెలింగ్ చేపట్టారు. ఎస్వోటూ జీఎం రాముడు హాజరై కౌన్సెలింగ్ నిర్వహించారు. 969 క్వార్టర్లకు గాను 136 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 56 మంది హాజరై, 44 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, డీవైపీఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని రైతుల ఆందోళన



ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

రామగిరి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ తమకు అమలు కావడం లేదని మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రైతులు బ్యాంక్ ఎదుట ఆందోళన నిర్వహించారు. మండలంలోని సెంటినరికాలనీ కేడీసీసీ బ్యాంక్‌లో గతంలో రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన రైతులు పంట రుణాలు తీసుకున్నారు. సుమారు 54 మంది రైతులకు చెందిన రూ.50లక్షల 12వేలు రుణమాఫీ కాలేదు. ఏడునెలలుగా బ్యాంక్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రామగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన విరమింపజేశారు. తమకు రుణమాఫీ అయ్యేలా చూడాలని రామగిరి ఎస్సై–2 పురుషోత్తం దివ్యకు రైతు గొర్రె కొమురయ్య ఫిర్యాదు చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముల్మూరి శ్రీనివాస్, జనగామ రవి, కొండు లక్ష్మణ్, బొంకూరి పోచం, తోట్ల రాజు, తోట శంకర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వరిపంట పరిశీలన

ముత్తారం: మండలంలోని ఓడెడ్, ముత్తారంలో మంగళవారం నాటు వేసిన వరిని మండల వ్యవసాయాధికారి అనూష పరిశీలించారు. నారు మడిలో, నాటు వేశాక తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఏఈవో మనీషా, రైతులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

- **జిల్లాస్థాయి ఒలింపియాడ్ పోటీలు**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జిల్లాస్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ పోటీలు నిర్వహించారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలకు ఈనెల 31న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు అశోక్ తెలిపారు.

- **బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతాం**

మంథని: బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం ఐదేళ్లుగా ఉద్యమిస్తున్నామని.. ఎట్టకేలకు భవన నిర్మాణానికి మంథని మున్సిపాలిటీలో 5గుంటల స్థలం కేటాయించారని, త్వరలో నిర్మాణం చేపడతామని కాంగ్రెస్ బీసీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి గోటికార్ కిషన్ పేర్కొన్నారు. భవన నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు నిధులు కేటాయించారన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి, స్థలం కేటాయించిన మున్సిపల్ పాలకవర్గానికి కిషన్‌జీతో పాటు నాయకులు రవితేజగౌడ్, ఐలి శ్రీనివాస్, ఇతరులు కృతజ్ఞతలు తెలిపారు.

- **ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య**

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లికి చెందిన ముక్కెర శ్రీనివాస్(31)అనే వ్యక్తి మద్యానికి బానిసై మద్యం మత్తులో సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ కూలి పనులు చేసుకుంటూ జీవించేవాడు. కొన్నినెలల నుంచి మద్యానికి బానిసై ఇంటికి వచ్చి గొడవపడుతుండేవాడు. ఈక్రమంలో మద్యం మత్తులో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్ పేర్కొన్నారు.

- **పంచాయతీ ట్రాక్టర్ హైడ్రాలిక్ అపహరణ**

ఎలిగేడు: మండలంలోని ముప్పిడితోట పంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ హైడ్రాలిక్‌ను సోమవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. స్థానిక పంచాయతీ దగ్గర నిలిపి ఉంచిన ట్రాక్టర్ ట్రాలీకి ఉన్న హైడ్రాలిక్‌ను అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు పంచాయతీ కార్యదర్శి శిరీష పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ గ్రామంలో ఇంటి అవసరాలకు వాడుకునే ట్రాక్టర్ హైడ్రాలిక్ అత్యవసరమని, గ్రామ ప్రజలు తమ ఆస్తిగా భావించి కాపాడాలని కోరారు.

- **గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి కృషి**

జూలపల్లి: ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ఉన్న గ్రాడ్యుయేట్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ అధ్యక్షుడు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్, ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ ఆశావహ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లె, కాచాపూర్, వడ్కాపూర్, పెద్దాపూర్‌లో గ్రాడ్యుయేట్లను కలిసి ప్రచారం చేశారు. అనంతరం జూలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కొమ్ము రవి పటేల్ (వకీల్), ఆలువాల తిరుపతి, విద్యాసాగర్ ఉన్నారు.

- **స్కూటీలో మంటలు**

మంథని: మంథనిలో స్కూటీ మోపెడ్ నుంచి మంటలు చెలరేగి దగ్ధమైంది. మంగళవారం గోదావరిఖని యైటింక్లయిన్ కాలనీకి చెందిన తగరం లింగయ్య–సమ్మక్క మంథనిలో నివాసముండే తమ కుమారుడి వద్దకు స్కూటీపై వస్తున్నారు. స్థానిక హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్దకు రాగానే స్కూటీ వెనుక భాగంలో పొగలు వ్యాపించాయి. వారి వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారులు గమనించి వారిని అప్రమత్తం చేశారు. కొద్ది సమయంలోనే మంటలు వచ్చాయి. స్థానికులు మంటలను ఆర్పివేశారు.

- **పోస్టర్ ఆవిష్కరణ**

రామగుండం: సంగారెడ్డిలో 25 నుంచి 28 మధ్య తలపెట్టిన సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.

సీపీఎం మహాసభలు విజయవంతం చేయండి

మంథని: సంగారెడ్డి జిల్లాలో 25 నుంచి 28 వరకు జరిగే సీపీఎం రాష్ట్ర నాలుగో మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ కోరారు. స్థానిక మంథని అంబేడ్కర్ చౌరస్తాలో మంగళవారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. రాష్ట్ర మహాసభల్లో మొదటిరోజు బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందన్నారు. మంథని నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివెళ్లాలని కోరారు. నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేశ్, గొర్రెంకల సురేశ్, ఇరుగురాళ్ల ప్రసాద్, సమ్మయ్య పాల్గొన్నారు.

యంత్రాలను వినియోగించుకోవాలి



సన్మానిస్తున్న జీఎం ఎన్.సుధాకర్‌రావు

రామగిరి: యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆపరేషన్స్, ఈఅండ్ఎం డైరెక్టర్ డి.సత్యనారాయణరావు అన్నారు. ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 గనిని మంగళవారం సందర్శించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యంత్రాల వినియోగంతో పాటు భద్రత చర్యల వివరాలను ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు డైరెక్టర్‌కు వివరించారు. ముందుగా జీఎం ఆధ్వర్యంలో డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటూ జీఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్టు అధికారి సీ.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామరావు, ఎస్టేట్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



గోదావరిఖని: మాట్లాడుతున్న జీఎం వెంకటయ్య



రామగిరి: సమీక్షలో జీఎం ఎన్.సుధాకర్‌రావు

గోదావరిఖని: గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించే కార్యక్రమానికి కార్మిక కుటుంబాలు పెద్ద సంఖ్యలో రానున్నట్లు పేర్కొన్నారు. వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జెండా ఆవిష్కరణ, మార్చ్‌ఫాస్ట్, ఉత్తమ కార్మికుల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. వకీల్‌పల్లి గని ఏజెంట్ ఎ.నెహ్రూ, ఎస్వోటూ జీఎం ఎం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్‌కుమార్, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, వర్క్‌షాప్ డీజీఎం ఎర్రన్న, నిమ్ డీజీఎం హుస్సేనీ, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, స్టోర్స్ డీజీఎం సుజన్‌మెహ్రా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవరావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్‌మహమ్మద్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఎస్ఈ పర్చేజ్ పండరీనాథ్, మేనేజర్ ఎంవీటీసీ మేనేజర్ మురళీకృష్ణ, సీనియర్ ఎస్టేట్ అధికారి సునీత, ఫారెస్ట్ అధికారి నవీన్‌కుమార్, సివిల్ జేఈ రాధాకృష్ణ పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలపై సమీక్ష

రామగిరి: ఆర్జీ–3 ఏరియాలోని సెంటినరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలపై మంగళవారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయం జెండా ఆవిష్కరణ, అనంతరం ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని జీఎం తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్వోటూ జీఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు జె.రాజశేఖర్, సీ.హెచ్.వెంకటరమణ, ఐఈడీ డీజీఎం కె.చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ అధికారి ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు రాజారెడ్డి, డి.జనార్దన్‌రెడ్డి, బి.వి.సత్యనారాయణ, ఐలయ్య, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్జీ-1 ఏరియాలో ఉద్యోగులకు పదోన్నతి పరీక్షలు



పరీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు అసిస్టెంట్ చైన్‌మెన్, హెడ్ చైన్‌మెన్, మున్షి, ఆఫీస్ అటెండెంట్ పదోన్నతులకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఐదు పోస్టులకు ప్రాక్టికల్, రాత పరీక్షలు నిర్వహించిన అనంతరం ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి



కారుణ్య నియామక పత్రాలు అందుకున్న వారితో జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతుల్లో ఉందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. 16మంది యువ ఉద్యోగులకు మంగళవారం కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పని నైపుణ్యాన్ని పెంచుకుని సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు క్రాంతి, డీవీరావు, ఏజీఎం ఐఈడీ ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవోలు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎలిగేడులో కిరాణం షాపును పరిశీలిస్తున్న డీపీఎంలు

ఎలిగేడు: స్వశక్తి సంఘాల్లోని సభ్యులైన మహిళలు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలను తీసుకుని యూనిట్లను నెలకొల్పుకుని ఆర్థికంగా ఎదగాలని డీపీఎంలు నాగేశ్వర్‌రావు, రజనీ ఆకాంక్షించారు. మండల కేంద్రంలో మంగళవారం వారు పర్యటించి పలు యూనిట్లను పరిశీలించారు. ఎస్‌బీఐ బ్యాంకును సందర్శించి బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామంలోని విస్తారాకుల మిషన్, కిరాణదుకాణం నడుపుతున్న గడ్డం రుచిత, పిండి గిర్నీ మిషన్ నడుపుతున్న తాటికొండ ప్రేమలతను, అవి నడుస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఏపీఎం సుధాకర్, సీసీలు మల్లేశం, ఆనంద్ ఉన్నారు.

పార్కింగ్ వసతి కల్పించాలి

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం వాహనాలకు సంపూర్ణమైన పార్కింగ్ వసతి కల్పించడంలో రైల్వేశాఖ పూర్తిగా విఫలమైందని, తమకు న్యాయం చేయాలని ఆటోడ్రైవర్లు మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు రహీం, సాగర్, రజాక్, సమ్మునాయక్, నిజాం, అహ్మద్, రాజేశ్ ఉన్నారు.

సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు నలమాచు ప్రభాకర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీసత్యసాయి సేవా మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రభాకర్‌ను సన్మానించారు. అలాగే ఆర్జీ–2జీఎం కార్యాలయంలో డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న కొలిపాక సరిత శ్రీనివాస్‌ను సన్మానించారు.

మహిళల రక్షణ కోసమే షీటీంలు పనిచేస్తాయి

జ్యోతినగర్: అత్యవసర సమయాల్లో డయల్ 100కు సమాచారం అందించాలని షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై మల్లయ్య సూచించారు. ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం షీ టీంలు నిరంతరం విధులు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరైనా వేధింపులకు గురైతే 63039 23700 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. షీటీం సభ్యులు స్నేహలత, సురేశ్, ప్రిన్సిపాల్ డోమినిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద బోర్‌వెల్ ఏర్పాటు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని ఈద్గా వద్ద బోర్‌వెల్ నిర్మాణ పనులకు మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం మంగళవారం ప్రారంభించారు.